నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం, 03 ఫిబ్రవరి, 2024
పేజీలు - 4

## పదవ తరగతిలో వంద శాతమే లక్ష్యం



2



- అచ్చంపేటలో సర్వసభ్య, సమీక్ష సమావేశం
- అధ్యక్షతన ఎంపీపీ శాంతాబాయి, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- అన్ని శాఖల అధికారులు
- సమావేశానికి హాజరు....




# అందరి భాగస్వామ్యంతోనే.. అభివృద్ధి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ : గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతూ అభివృద్ధికి సహకరించినట్లయితే శరవేగంగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు 18వ. మండల పరిషత్ సాధారణ సర్వసభ్య, సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షత వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రెండు మూడు శాఖల ఉన్నతాధికారులు తప్ప ప్రతి ఒక్కరు హాజరయ్యారు.

వివరాలు 2లో

## విశాఖ ఆధ్వర్యంలో ఏకలవ్య ఆర్చరీ
# ఛాంపియన్ షిప్ పోటీలు



### విజేతలకు బహుమతులు ప్రధానం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 2:** అటవీశాఖ బెస్ క్యాంపు సిబ్బంది, ఆధ్వర్యంలో ఏకలవ్య ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో అటవీశాఖ వారు పాల్గొన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం లోని చెంచులక్ష్మి రెస్టారెంట్ ఆవరణలో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో ఏకలవ్య ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులతో పాటు ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులను అందజేశారు. ఈ పోటీలను డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి బహుమతి మన్ననూర్ బేస్ క్యాంపుకు దక్కగా,

మిగతా2లో



# నిమ్మల బయమ్మకు మెరుగైన వైద్యం

### రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి

### కే ఎన్ పి ఎస్, ప్రజా సంఘాల చొరవతో స్పందించిన జిల్లా అధికారులు...

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్: నల్లమల్లలుతట్టు ప్రాంతంలోని లింగాల మండలం రాంపూర్ చెంచు పెంటలో ఉంటున్న నిమ్మల బయమ్మ ఆరు నెలల గర్భవతి రక్తహీనత లోపంతో బాధపడుతూ ఉండడం పట్ల కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ముదునూరి లక్ష్మీనారాయణ, ప్రజాసంఘాల నాయకులు పట్టించుకోవడం పట్ల నిమ్మల బయమ్మకు ప్రథమ చికిత్స అనంతరం జిల్లా కేంద్రంలోని మెరుగైన వైద్యం అందిస్తూ

మిగతా2లో

# అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 2:** గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతూ అభివృద్ధికి సహకరించినట్లయితే శరవేగంగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు 18వ. మండల పరిషత్ సాధారణ సర్వసభ్య, సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షత వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రెండు మూడు శాఖల ఉన్నతాధికారులు తప్ప ప్రతి ఒక్కరు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉన్నతాధికారులతో గ్రామాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు ఇక్కడ అభివృద్ధి జరిగిందని సర్వసభ్య సమావేశంలో మాట్లాడడం జరిగింది. మాజీ సర్పంచులు ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయకారులు అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎక్కడ పనులు అక్కడే నిలిపివేసి అభివృద్ధికి ఆటంకం కలిగించాలని విమర్శించారు. రైతుబంధు ఈనెల ఆఖరిలోగా ప్రతి ఒక్కరికి మీ అకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, త్రాగునీరు విషయంలో ఎవరు ఇబ్బంది పడకుండా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు, నాటుసారకు బానిస కాకుండా ఎక్సైజ్ శాఖ వారు ప్రత్యేకంగా పెట్టి యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. నల్ల బెల్లం పూర్తిగా నివారించాలని ఎమ్మెల్యే ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. ఈజీఎస్ పనుల్లో ఎవ్వరికి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి వసతి, మెడికల్ కిట్లు, టెంట్లు, కూలీల పిల్లలను చూసుకోవడానికి ఒక మహిళను పెట్టాలని ఈ జి ఎస్ అధికారులకు ఘాటుగా చెప్పడం జరిగింది. ఐసిడిఎస్ మొత్తం కేంద్రాలు 106 ఉన్నాయని, అందులో కొన్ని సొంతభవనాలు కొన్ని అద్దె భవనాలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే రెండు మూడు నెలల్లో ప్రభుత్వ నికి సంబంధించిన అన్ని భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న రేషన్ దుకాణాల యజమానులు ఆమ్లెట్ విలేజిల్లో కి వెళ్లి నెలకు మూడు రోజుల్లో తప్పకుండా రేషన్ బియ్యం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఐకెపి ద్వారా ఇప్పటివరకు మార్గదర్శకత్వం ఒక్క లోను కూడా ఇవ్వలేదని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఐకెపి లోన్లు మహిళలకు ఇచ్చే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ సర్వసభ్య సమావేశానికి హాజరు కావడంతో పాటు, మండల పరిధిలోని మాజీ సర్పంచులు ప్రతి ఒక్కరు హాజరయ్యారు. ఒకటి రెండు శాఖలు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డాడు. ఇంకోసారి మీటింగ్కు అటెండ్ కానీ వారిపై చట్టం పరమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాటుగా హెచ్చరించారు. తదానంతరం మాజీ సర్పంచ్ గా ఉన్న వారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించడం జరిగింది. ముందుగా మొట్టమొదటి గెలుపొందిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేకు సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతాబాయి, జెడ్పిటిసి మంత్రియ నాయక్, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ లతో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# పదవ తరగతిలో వంద శాతమే లక్ష్యం

- ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ప్రత్యేక తరగతులు
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**బీరం సుబ్బారెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** ప్రభుత్వ బిసి వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లాలోని వసతి వసతి గృహ సంక్షేమ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసి పరీక్షలు అంటే విద్యార్థుల్లో ఉండే భయం పోగొట్టాలని పరీక్షల్లో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసి వారు ఉత్తీర్ణులయ్యేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అంతకుముందు 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన కొత్తకోట వసతి గృహ సంక్షేమ అధికారి బి. విజయ, గోపాల్ పేట వసతి గృహంలో కామాటీగా పనిచేస్తున్న ఎం. మాధవ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, బిజి. అమృత సాగర్, కే. మాధవి, బి. శివయ్య, పి. కుమారస్వామి, ఎస్. రమేష్ గౌడ్, ఎం. జీవిత, బి. విజయ,కే. కురుమూర్తి, టీ. నరేష్, ఎండి రఫీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్:** చర్లపల్లి డివిజన్ కు చెందిన రాజేశ్వర్ రెడ్డి మాతృమూర్తి కమల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చేరిన విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధితురాలు కమల ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ %ణతీ స్టూూ% రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల బయమ్మకు మెరుగైన వైద్యం



(మొదటిపేజీ తరువాయి)

రక్తం బాటిల్లను అందిస్తున్నారు. శుక్రవారం జిల్లా వైద్య ప్రభుత్వ ఆసుపత్రిలో డిఐఒ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజేష్ చొరవ తీసుకోవడం పట్ల నిమ్మల బయమ్మకు రక్తం బాట్లతోపాటు, ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండేందుకు అన్ని రకాలుగా వైద్యం చేస్తూ అందిస్తున్నారు. ప్రస్తుతం బయమ్మ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## విశాఖ ఆధ్వర్యంలో ఏకలవ్య ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు



(మొదటిపేజీ తరువాయి)

రెండో బహుమతి కొల్లాపూర్ రేంజ్ టీం దక్కించుకుంది, మూడో బహుమతి దోమలపెంట రేంజ్ వాళ్లు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఉన్నతాధికారులు, బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్స్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్స్‌లో బాధితులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పరామర్శ



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్య బాధితులను శుక్రవారం ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శించారు. పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన కుక్కన్న పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన నాగమ్మ వనపర్తి మండలం కిష్టగిరికి చెందిన బాలరాజు దొడగుంటపల్లి గ్రామానికి చెందిన గౌతం ను ఖిల్లా గణపురం మండలం మేడి బాయి తండాకు చెందిన బద్యా ను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య చికిత్సలకు అవసరమయ్యే వారికి ఎల్ఓసి ఇప్పించేందుకు వైద్య ఖర్చుల కోసం అయ్యే వ్యయం కోసం ఎస్టిమేట్ చేసి ఇస్తే ప్రభుత్వం నుంచి ఎల్ఓసి ఇప్పిస్తానని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఖిల్లా గణపురం మండల సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవం

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం(19వ వార్షికోత్సవ) సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని అన్నారు. రూరల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఎంఎన్ఆర్ఈజీఎస్ ది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ డి




ఓ సిబ్బందికి ఎంఎన్ఆర్ఈజీఎస్ 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ లో నరేగాది కీలక పాత్ర అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ స్కీమ్ ను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి : 2** మిర్యాలగూడ బి.అర్.యస్. పార్టీ కార్యాలయము నందు మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకల నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి ప్రజాప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు తినిపించి మండలి చైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్ళు అయురారోగ్యలతో సంతోషంగా, ఆనందముగా ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్దించారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డి.సి.యమ్.యస్. చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోశిన్ అలీ, ఏ.యం.సి. వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎం.పీ.పీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ లలిత హాతిరాం నాయక్, మండలాల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, యన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మండల రైతు బంధు అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, ఏ.యం.సి డైరెక్టర్ కట్టా



మల్లేష్ గౌడ్, బి.ఆర్.యస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బి.ఆర్.యస్ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గౌరు శ్రీనివాస్, రామకోటి, కొండలు, వినోద్, లావూరి శ్రీనివాస్, లింగా, సాయన్న, ఏడుకొండలు, సైదు నాయక్, తిరంశెట్టి కోటేశ్వర రావు, స్వామీ, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జానకీపురం గ్రామనికి సిమెంట్ బల్లలు బహూకరణ

**(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 02:** జానకీపురం, సీతానగరం గ్రామల్లో సిమెంట్ బల్లలను చిలక.బిక్షమయ్య – పిచ్చమ్మ %ఠ% వారికుమారుల జ్ఞాపకార్ధం వారి మనుమల్లు మనుమరాళ్లు గ్రామంలో ప్రయాణీకుల మరియు వృద్దుల సౌకార్యార్ధం బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గోపి, పంచాయితీ గుమ్మాస్తా కృష్ణ గారు,చిలకా ప్రసాద్,కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు,నాగభూషణం,నాగరాజు రాజేష్, ప్రణిత్, మహేష్ మరియు గ్రామ పెద్దలు ఎస్.కె మదార్ సాహెబ్ ,కర్లకుంట యేసోబు,అంజయ్య,వెంకటేశర్లు, %ఠ% యువత పాల్గొన్నారు.





## పెద్ద వీరయ్య జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

### మన తెలుగు సేవా సమితి కువైట్ ఎన్నారై వారి ఆధ్వర్యంలో

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఫిబ్రవరి 02:** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మన తెలుగు సేవా సమితి కువైట్ ం %చీ=×ట=+ చీూ%ొ 23/2023ఊ వారి ఆధ్వర్యంలో 2-2-2024న "కీ"శే" భూ సముద్రం పెద్ద వీరయ్య రెండవ వర్థంతి సందర్భంగా భార్య సుబ్బమ్మ కుమారుడు బ్రహ్మయ్య సహకారంతో ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మరియు నిరుపేదలకి మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన సుబ్బమ్మ బ్రహ్మయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వీరయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.







## ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చి 18 సంవత్సరాలు పూర్తి

**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి,**
**(నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 2:**
అమ్రాబాద్ మండలంలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి పనులను తనిఖీ చేసిన మండల అధికారులు, ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చి 18 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా గ్రామానికి చెందిన చెంచు ఉపాధి కూలీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఉపాధి హామీ వలన వలస కూలీలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా బలపడుటకు ఉపయోగపడిందని కూలీలు తెలియజేయడం జరిగింది గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ పనితీరును రికార్డులను పరిశీలించడం జరిగినది గ్రామానికి ఐటీడీఏ నుంచి మంజూరు కాబడిన అంగన్వాడి కేంద్ర స్థలాన్ని పరిశీలించడం జరిగినది. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్ ఎంపీ ఓ వెంకటయ్య ఎంపిటిసి రామాంజనేయులు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఈసీ రేనయ్య టెక్నికల్ అసిస్టెంట్ ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శి రాజారామ్ అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 02:** బోనకల్ మండలంలోని 21 గ్రామాల సర్పంచ్ల సేవలు అభినందనీయమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. శు క్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సర్పంచ్ల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. ప్రతి సర్పంచ్ వారి గ్రామాన్ని వారి ఇంటిలాగా భావించి సేవలందించారని, పదవికాలం పూర్తి అయినప్పటికీ గ్రామ అభివృద్ధిలో నిరంతరం వారి పాత్ర ఉంటుందన్నారు. కోవిడ్ కష్టకాలంలో సర్పంచ్ వారి ప్రాణాలకు సైతం తెగించి కష్టపడ్డారన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఉన్న బిల్లులను విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకవర్గానికి సన్మానం

**ఫోకస్ న్యూస్ రాయికోడ్ మండలం :** సర్పంచ్ వీడ్కోలు సందర్బంగా పాలకవర్గానికి సన్మాంచిన ఎంపీపీ మమత అశోక్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం గ్రామం హస్నాబాద్ కి మంచి పేరు తెచ్చిన సర్పంచ్ పుర్రె హన్మంతు ముదిరాజ్ నేటితో అతని పదవి విరమణ పొందాడు గ్రామంలో అతను చేసిన అభవృద్ధి మురికి కాలువల నిర్మాణం సీసీ రోడ్లు అంబేద్కర్ షెడ్ నిర్మాణం ఇమాక్స్ లైట్లు ప్రతి ఇంటికి త్రాగునిరు పల్లె పకృతి వనం క్రీడామైదానం అలాగే కళ్యాలక్ష్మి షాదిముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎన్నో కుటుంబాలకు చెక్ లు ఇపించుడం జరిగింది డబ్బులు ఆశించకుండా ఎన్నో కుటుంబంలకు అండగా నిలబడి ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో కార్యక్రమంలు చెసి మంచి పేరు తెచ్చుకున్న సర్పంచ్ పుర్రె హన్మంతు మరియూ ఎంపీపీ మమత అశోక్ గారు మరియూ గ్రామప్రజలు వివిధ సంఘాల నాయకులు మరియూ గ్రామ యువకులు ప్రతి ఒకరు వీడ్కోలు సన్మానంచిడం నిర్వహించడం జరిగింది ఐదు సంవత్సరాలనుండి అందరి సహకారం తో గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ మమత అశోక్ ఎంపీడీఓ వెంకటేశం పంచాయతీ కార్యదర్శి పాండుహన్మంతు ఉప సర్పంచ్ జైపాల్ వార్డు సభ్యులు మణెమ్మ, ఆవిషమ్మ, సంగమేష్, మహేష్, లలితమ్మ,ఆంగన్వాడీ టీచర్ మంజుల భాగ్యరేఖ ఆశవర్కర్ అమృతమ్మ పంచాయతీ కార్మికులు అశోక్, శామయ్య, దేవదాస్ విరందరికి






ఎంపీపీ అశోక మమత వీడ్కోలు సందర్బంగా శాలువాలతో పూలమాలల్తో గనంగా సన్మాంచిరు గ్రామం లో జర్నలిస్ట్ మిత్రుడు శేఖర్ ముదిరాజ్ వృత్తి లో మంచి వార్తలు రాస్తూ మంచి పేరు తెచ్చుకున్నడు అలాగే కార్యక్రమం లో ఉరి ప్రజలు పెద్దలు యువకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని

# మల్లు నందిని విక్రమార్కకి కేటాయించాలి

**● మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్**

**(నేటి ఫోకస్ న్యూస) ప్రతినిధి మాగీ ముఖేష్,మధిర ఫిబ్రవరి 02:** రాబోయే సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి మన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థినిగా మనందరి ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకి కేటాయించాలని మదిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ కోరారు.గత 20 సంవత్సరాలుగా తన భర్తతో పాటు కాంగ్రెస్ పార్టీ లో ఒక కార్యకర్తగా ఒక సైనికురాలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి గెలుపులో తన యొక్క భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంటూ కార్యకర్తలు అందరిలో అమ్మగా ముద్ర వేయించుకున్న ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అర్హురాలిగా ప్రజలందరూ భావిస్తూ ఉన్నారు.గతంలో జరిగిన ఎన్నికల్లో భట్టి విక్రమార్క రాష్ట్ర రాజకీయాల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రచార కమిటీ చైర్మన్గా సీఎల్పీ నేతగా బాధ్యతలు తీసుకొని పీపుల్స్ మార్చే పేరుతో పాదయాత్ర చేస్తున్న సమయంలో కూడా పార్టీకి కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ విజయంలో తన వంతు బాధ్యతలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క సరైన వ్యక్తి అని జిల్లాలో మంచిపట్టున్న నేతగా ప్రతి గ్రామంలో పరిచయం ఉన్న వ్యక్తిగా మహిళలను యువతను ఆకర్షించడంలో నేర్పరి అని నందిని విక్రమార్కకి సీటు కేటాయిస్తే ఐదు నుంచి పది లక్షల మెజార్టీతో విజయం సాధిస్తుందని అద్దంకి రవికుమార్ తెలిపారు.అలాగే అమ్మ ఫౌండేషన్ పేరుతో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటువంటి నాయకులుగా ముద్ర ఉన్నది ఏ రకంగా చూసిన ఒక మహిళగా సేవాభావం కలిగిన వ్యక్తిగా రాజకీయంలో చతురత కలిగినటువంటి వ్యక్తిగా విక్రమార్క గారి గెలుపులో



గత 20 సంవత్సరాల నుంచి తన కింమ్ కర్తవ్యాన్ని పోషిస్తున్నటువంటి వ్యక్తిగా మల్లు నందిని విక్రమార్కకి అనుభవం ఉంది కావున ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కేటాయించి సముచిత గౌరవం కల్పించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి :2** మిర్యాలగూడ పట్టణం 1వ వార్డు రామచంద్రగూడెం కి చెందిన బెజ్జంకి రామాచారి వయస్సు 80 సంవత్సరాలు నిన్న రాత్రి వృద్ధాప్యంలో మరణించారు. స్థానిక వార్డు ఇంచార్జ్ పూనాటి లక్ష్మీనారాయణ ద్వారా విషయం తెలుసుకున్న ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట వార్డు ఇంచార్జ్ పూనాటి లక్ష్మీనారాయణ, తీరంశేట్టి కోటేశ్వర రావు, నాంపల్లి యేసు, నాగేష్, శివ, భార్గవ్, శ్రీను, శివ, సామ్యూల్ తదితరులు ఉన్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 2:**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామపంచాయతీలో ఐదేళ్లు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ కిషన్ నాయక్, గ్రామ ఏఈఓ అంజిత్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సల్వాది చెన్నయ్య మాట్లాడుతూ.... గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ నా వెంట ఉండి అభివృద్ధిలో సహకరిస్తూ, ప్రోత్సహిం చినటువంటి యువకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ కొల్లేశివ, వార్డు మెంబర్లు సుజాత, రామకృష్ణ, విజయలక్ష్మి, ఏ. రాములు, మంజుల, రమేష్, ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

**● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :** మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్ లో జరగబోయే విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 4 వ తారీఖున జరగబోయే సభకు ముఖ్య అతిథులుగా కేటీఆర్ వస్తున్నారు కనుక ఉప్పల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు అన్ని డివిజన్ల కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు